

ఓటు.. మన భవిత

బోడుప్పల్: సమాజంలో ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని దాన్ని వినియోగించుకోవాలని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు సోమవారం రాబోయే ఎన్నికలను ఉద్దేశించి మన ఓటు – మన హక్కు అనే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటింటికీ, షాపులకు తిరుగుతూ ఓటు గొప్పదనం గురించి తెలపాలన్నారు. ఓటు సామాన్యుడి ఆయుధమని, మంచి నాయకుడే భావితరానికి మార్గదర్శకుడన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటును వినియోగించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు, వారి బంధువులచే ఓటును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



నిమిషాలు 5 ఏళ్లు

కాప్రా: ఓటుపై కాప్రా విజయ స్కూల్ విద్యార్థులు వినూత్నంగా అవగాహన చేపట్టారు. స్కూల్ గ్రౌండ్‌లో మై ఓట్, మై వాయిస్ అక్షరాల ఆకారంలో కూర్చొని ఓటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశం కోసం ఐదేళ్లకు ఒకసారి ఓ ఐదు నిమిషాల సమయం కేటాయించాలన్నారు.

భయం వద్దు మేమున్నాం..

కుషాయిగూడ: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కుషాయిగూడ పోలీసులు హెచ్‌బీకాలనీలోని పలు కాలనీల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాచకొండ సీపీ ఆదేశాల మేరకు పోలీసు, సీఐఎస్ఎఫ్ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటర్లు ధైర్యంగా ఓటు వినియోగించుకోవాలని కుషాయిగూడ ఎస్‌హెచ్‌ఓ వీరస్వామి అన్నారు. అవగాహన, ధైర్యం కల్పించడమే లక్ష్యంగా మార్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డీఐ రాజు, ఎస్ఐలు ఉపేందర్ యాదవ్, వెంకన్న, షఫీ, భద్రయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.



ఇది ఆలయ భూమి



శ్రీరాధాకృష్ణ బాలాజీ ఆలయ భూమిలో ఏర్పాటు చేస్తున్న బోర్డు

అల్వాల్: మచ్చబొల్లారంలోని శ్రీరాధాకృష్ణ బాలాజీ ఆలయానికి చెందిన సర్వే నంబర్–91 భూమిలో హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శేఖర్, పరిశీలకులు మధుబాబు సమక్షంలో బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.వీరేశం, జేఏసీ నాయకులు సురేందర్‌రెడ్డి, స్థానిక భక్తులు బీవీ.రాంచందర్‌రావు, దేవాదాయ శాఖ చంద్రమోహన్, నరేందర్, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, అంజయ్య, కృష్ణ జోషి, కృష్ణతేజ, నర్సయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయక విగ్రహ ప్రాణప్రతిష్ఠ



అల్వాల్: నేరేడ్‌మెట్ శివసాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినాయక విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి వినాయకుడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.రాఘవపంతులు, ఉపాధ్యక్షుడు మాధవరాయుడు, కోశాధికారి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి వార్షికోత్సవం



నాచారంలో బొడ్రాయి ప్రతిష్ఠలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: నాచారం బొడ్రాయి వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతలను పూజిస్తే అన్ని శుభాలే కలుగుతాయన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెనిశేఖర్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు మేడల మల్లికార్జున్‌గౌడ్, మేకల ముత్యంరెడ్డి, కర్ణ, భూపాల్‌రెడ్డి, రమణారెడ్డి, పాండురంగన్‌గౌడ్, సాయిబాబా, ప్రేమ్‌కుమార్, ఎల్లేష్, హరిప్రసాద్, సాయి, యాదగిరి, రాజబాబు, నర్సింగ్‌రావు, పెంటయ్య, గంధం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

108 ఈఎంటీకి ఉత్తమ ఉద్యోగి అవార్డు

మేడ్చల్: కీసర మండల పరిధిలో 108లో పనిచేసే ఈఎంటీకి ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. రాష్ట్రస్థాయిలో కీసర 108 ఈఎంటీ రవికి అవార్డు లభించగా సంస్థ డైరెక్టర్ వెంకటేషం గుండ్లపోచంపల్లిలోని 108 కార్యాలయంలో సోమవారం అందజేశారు.

ఎస్టీయూటీఎస్ నూతన కార్యవర్గం

మేడ్చల్: టీచర్ల యూనియన్ ఎస్టీయూటీఎస్ నూతన కార్యవర్గాన్ని మేడ్చల్‌లో ఆ సంఘం ఉపాధ్యాయులు సమావేశమై ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రాజారావు, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేంకుమార్, జిల్లా నాయకులు గోపీనాథ్, మోహన్‌కుమార్, మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

మేడ్చల్: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రజితరాజమల్లారెడ్డి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు. సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

కీసర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కీసర: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తారని ఎంపీడీఓ గ్యామ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ మల్లారపు ఇందిరాలక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, శాఖల అధికారులు, సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

1.5 కిలోల గంజాయి స్వాధీనం

ఘట్‌కేసర్: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. సీఐ సైదులు వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు కొండాపూర్ నల్లచెరువు వద్ద గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఘట్‌కేసర్‌కు చెందిన దినేశ్(24), ఏపీ నెల్లూరుకు చెందిన రాఘవేందర్‌రెడ్డి(23), ఏపీ పిడుగురాళ్లకు చెందిన కొత్త మణిదీప్(24)ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని వివరించాలి

కాప్రా: అసెంబ్లీ ఎన్నికల సమయంలో కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిదని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రతి గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఏఎస్‌రావునగర్‌లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి విమర్శించారు. మల్కాజిగిరి పార్లమెంట్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని, రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, ఇన్‌చార్జి జహంగీర్ పాషా, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, నాయకులు కుమారస్వామి, బేతాళ బాలరాజు, మణెమ్మ, లక్ష్మీనారాయణ, మురళి పంతులు, శోభారాణి, శిరీషరెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్‌రావునగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌దే హవా

ఉప్పల్: మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌దే హవా అని అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ మండే మార్కెట్‌లో రాగిడి లక్ష్మారెడ్డి సతిమణి రాగిడి రజినితో కలిసి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరం అభివృద్ధి చెందిందని, స్థానిక ప్రజలు గుర్తించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించాలన్నారు. ప్రస్తుతం మల్కాజిగిరిలో బీఆర్ఎస్ హవా కొనసాగుతోందన్నారు. తిరిగి బీఆర్ఎస్‌కు ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



ఉప్పల్ మండే మార్కెట్లో రాగిడి రజిని, బన్నాల గీత

జనజాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జనజాతర సభకు తరలిన చర్లపలి డివిజన్ కాంగ్రెస్ శ్రేణులు

కుషాయిగూడ: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా తూంకుంటలో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు కాంగ్రెస్ మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య ఆధ్వర్యంలో తరలివెళ్లారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్, శ్రీనివాస్, సురేష్, నాగిళ్ల బాల్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు.



జనజాతర సభకు తరలిన హెచ్‌బీకాలనీ కాంగ్రెస్ శ్రేణులు

సునీత మహేందర్‌రెడ్డి విజయం ఖాయం

కాప్రా: లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో ఇండియా కూటమి అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి విజయం ఖాయమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్ బోస్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సోమవారం కాప్రా సర్కిల్ నుంచి సీపీఐ నేతలు ర్యాలీగా తరలివెళ్లారు. సీపీఐ నాయకులు, ప్రముఖ న్యాయవాది ధర్మేంద్ర, నాయకులు దామోదర్‌రెడ్డి, శంకర్‌రావు, రామ్ నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సునీత మహేందర్‌రెడ్డి నామినేషన్‌కు ర్యాలీగా బయలుదేరిన సీపీఐ నేతలు

గౌతంనగర్ నుంచి..

గౌతంనగర్: మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి నామినేషన్‌కు సోమవారం గౌతంనగర్ నుంచి శామీర్‌పేటకు ర్యాలీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్టీ బీ–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, జీఎస్‌వీ.సతీష్‌కుమార్, ప్రవీణ్, సంతోష్‌రాందాస్, బాలరాజు యాదవ్ మోహన్‌రాజు, రాంచందర్, నాగరాజు, సత్యనారాయణ, రాజు, శంకర్, రఘుయాదవ్, నరేష్, ఇస్తారి, సుమలతయాదవ్, పుష్పలత, కనకలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



జేఈఈ మెయిన్స్‌లో ఎక్సలెన్షియా సత్తా ఖాయం



ఉప్పర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎక్సలెన్షియా డైరెక్టర్ వెంకట్

శామీర్‌పేట్: జేఈఈ మెయిన్స్‌లో తూంకుంట మున్సిపాలిటీ ఉప్పర్‌పల్లిలోని ఎక్సలెన్షియా కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ కళాశాల డైరెక్టర్ వెంకట్ మూర్తి మాట్లాడుతూ సోమవారం విడుదల చేసిన కీ ప్రకారం జేఈఈ మెయిన్స్‌లో ఎక్సలెన్షియా విద్యార్థి 300 మార్కులకు 270 మార్కులు, కెమిస్ట్రీలో 100 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. కళాశాల, అధ్యాపకులు ప్రత్యేక విధానాలతోనే సాధ్యమైందని, 50 శాతం విద్యార్థులు 200లకు పైగా మార్కులు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈశ్వరన్, జంషెడ్, సుధీర్, హెడ్ జాన్, రమేష్, వెంకటేశ్వర్లు, ఎక్‌నాథ్, రహీం, అనిల్ పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో చలివేంద్రం ప్రారంభం

మేడిపల్లి: దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ యువనాయకుడు కొల్తూరి సాయికుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్, నాయకులు పాశం రాజు యాదవ్, ఉమేష్ రాజు, ఇష్తకర్, అఫ్సర్, సాయిరెడ్డి, చాంద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కట్ట మైసమ్మ ఆలయ వార్షికోత్సవం

రామంతాపూర్: ప్రధాన రహదారిలోని కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారికి 6వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు వివిధ ప్రత్యేక పూజలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ వెంకట్‌రావు తెలిపారు. వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

13 తులాల బంగారు నగలు మాయం

ఉప్పల్: ఇంటికి తాళం వేసింది.. వేసినట్లే ఉంది. లాకర్ కూడా తెరవలేదు.. కానీ అందులోని బంగారు నగలు మాయం అయ్యాయని ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన రవిందర్ కుమార్ ఫార్మాలో పని చేస్తుంటాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బీరువాలోని 13 తులాల బంగారు నగలు మాత్రమే చోరీ చేశారని, మిగిలిన 10 తులాల నగలు అలాగే ఉన్నాయని ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీంను రంగంలోకి దింపి దర్యాప్తు ప్రారంభించారు.

పాత నేరస్తుడి అరెస్టు



చైతన్య

మల్కాజిగిరి: పాత నేరస్తుడిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, డీఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి గీతానగర్‌కు చెందిన చైతన్య(24) హౌస్ కీపర్. గతంలో శామీర్‌పేట్, మల్కాజిగిరి ప్రాంతాల్లో చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ నెల 19వ తేదీ ఒక గొలుసు, రెండు ఉంగరాలను చోరీ చేశాడు. మీర్జాలగూడలో తిరుగుతున్న అతడిని సోమవారం అదుపులోకి తీసుకొని విచారించడంతో నేరం ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుంచి నగలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

రోడ్లపై చెత్త వేయొద్దు

ఉప్పల్: సర్కిల్‌లో చెత్త కుప్పలు లేకుండా చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని ఉప్పల్ సర్కిల్ డీసీ ఆంజనేయులు సూచించారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ కావేరినగర్ నాలా వద్ద స్థానికులు, జీహెచ్‌ఎంసీ కార్మికులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. నాలా వద్ద నిత్యం చెత్త పడేస్తున్నారని, దీంతో రోడ్డు మొత్తం వ్యాపించి దుర్గంధం వెదజల్లుతోందని, చెత్త లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చెత్త డంపింగ్ పాయింట్స్ వద్ద కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరూ రోడ్లపై చెత్త వేయవద్దని, కెమెరాలో రికార్డులను పరిశీలించి జరిమానా వేస్తామని ఆయన తెలిపారు. శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, వెంకట రెడ్డి, చందన తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నాలా వద్ద స్థానికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీసీ ఆంజనేయులు, డీఈ చందన

సెల్‌టవర్ పనులను నిలిపివేయండి

నాగారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం

కీసర: నాగారం మున్సిపల్ పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్‌లోని రోడ్డు నంబర్–2లోని సిద్ధి రెసిడెన్సీ ఎదురుగా బిల్డింగ్‌పై నిర్మిస్తున్న సెల్ టవర్ పనులను వెంటనే నిలిపి వేయాలని కోరుతూ సోమవారం ఈస్ట్ గాంధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇళ్ల మధ్యలో సెల్‌టవర్ ఏర్పాటు చేస్తే సెల్‌టవర్ నుంచి వెలువడే రేడియేషన్ వల్ల ప్రజలకు ఇబ్బందులతో పాటు రోగాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. కోఆప్షన్ సభ్యుడు షేక్ శఫిక్, మాజీ వార్డు సభ్యుడు సత్యంసాగర్, కాలనీ అసోషియేషన్ అధ్యక్షుడు ఎస్.కృష్టారెడ్డి, జనరల్ సెక్రటరీ వంకోజు శ్రవణ్ కుమార్, సభ్యులు వెంకటరమణ, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేస్తూ..

చలివేంద్రం కుండలు పగులగొట్టిన దుండగులు



ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో వైఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలోని కుండలను గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి పగులగొట్టారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్, ట్రస్ట్ సభ్యురాలు కావేరిమశ్చేందర్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో పాదచారులు, ప్రయాణికుల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తే కుండలు పగులగొట్టడం సమంజసం కాదన్నారు.

పశువులను తరలిస్తున్న వాహనం స్వాధీనం

పోచారం: పశువులను క్రూరంగా తరలిస్తున్న వాహనాన్ని పోచారం పోలీసులు పట్టుకున్నారు. సీఐ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం అన్నోజిగూడలో వాహనాలను తనిఖీ చేస్తుండగా 46 ఎద్దులను, 8 దూడలను తరలిస్తున్న డీసీఎంను పోలీసులు ఆపారు. వెంటనే వాహనాన్ని స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేశారు. అనంతరం పశువులను జంతు సంరక్షణశాలకు తరలించారు. మాంసం కోసం ఒరిశా నుంచి హైదరాబాద్‌లోని బహదూర్‌పురాకు ఎద్దులు, దూడలను తరలిస్తున్నట్లు నిందితులు చెప్పారు. హయత్‌నగర్‌కు చెందిన డీసీఎం డ్రైవర్ మద్దూరి శ్రీశైలం(29)తో పాటు కిషోర్ కుమార్ యాదవ్(29), పాదులం నాయక్(34)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పరారీలో ఉన్నాడు.

మోదీ హయాంలో దేశం అభివృద్ధి



వెంకటాపురంలో పలువురితో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

అల్వాల్: బీజేపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. వెంకటాపురం డివిజన్‌లోని సంఘ సేవకులు తాటికొండ పట్టాభి, తాటికొండ కమలయ్యను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీతోనే దేశం అభివృద్ధి బాటలో నడుస్తోందన్నారు. మూడోసారి బీజేపీని గెలిపించాలని కోరారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మల్లిఖార్జున్‌గౌడ్, నిమ్మ కృష్ణారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మాణిక్యరెడ్డి, మురళి, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

హబ్సిగూడ: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని ఆయన సతీమణి ఈటల జమున, కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్‌తో కలిసి హబ్సిగూడలోని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జమున, కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. మూడోసారి మోదీ ప్రభుత్వం ఏర్పడే విధంగా కమలం గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, నాయకులు గడ్డం సాయికిరణ్, చెల్లోజు ఎల్లాచారి, వెంకట్‌రెడ్డి, వెంకటేష్‌గుప్తా, శ్రీనివాస్, హరిబాబు, అశోక్, లతారెడ్డి, గీత, అరవింద్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హబ్సిగూడలో ప్రచారం చేస్తున్న ఈటల జమున, కార్పొరేటర్ కక్కిరేని చేతన, బీజేపీ నాయకులు